# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

గురువారం 10, ఆగస్టు 2023 8 పేజీలు




4లో..

## ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

### దరఖాస్తుల స్వీకరణలో

# కరువైన స్పష్టత


సందిగ్ధతలో అధికారులు

అయోమయంలో లబ్ధిదారులు

మరో 24 గంటల్లో ముగియనున్న గడువు

మీ సేవా కేంద్రాల వద్ద బారులు తీరిన జనం

2 లో..



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన గృహలక్ష్మీ పథకం ధరఖాస్తుల స్వీకరణలో స్పష్టత లేకపోవడంతో అధికారులు సైతం తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. గత కొన్ని ఏళ్ళు సొంతింటి కల లేకపోవడంతో అనేకమంది లబ్ధిదారులు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కోసం ఎదురుచూశారు. కాగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గృహలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టింది. ఇదిలా ఉంటే గృహలక్ష్మి పథకంలో నిలువ నీడలేని అనేక మంది నిరుపేద లబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణాలు కోసం దరఖాస్తులు చేసుకునేందుకు పోటీపడుతున్నారు. ఈ పథకంలో లబ్ధి పొందాలనుకునే లబ్ధిదారులు ఈ నెల 10 లోపే మండల తహసిల్దార్ కార్యాలయంలో ధరఖాస్తులు తీసుకోవాలంటూ సోమవారం సాయంత్రం ఆదేశాలు జారీ కావడంతో గ్రామల్లో ఒక్కసారి వేడెక్కిన వాతావరణం కనిపిస్తుంది.

### లక్ష్మివెంకటేశ్వరస్వామి పాలకమండలి

## ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి



2లో...

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** నిర్మల్ పట్టణ పురాతన దేవాలయం దేవరకోట శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ చైర్మెన్‌గా ఆమెడ శ్రీధర్, డైరెక్టర్లుగా అయ్యన్నగారి శ్రీనివాస్, దేవెంధర్‌గౌడ్, సి.హెచ్. గంగాధర్, జాప అనిల్, దార్ల సునీత, రాజేశ్వర్, డాక్టర్ యు.రామకృష్ణ, ఎస్.నవీన్ కుమార్, ఆలయ పూజారులు ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు వెంకటేశ్వర స్వామి వారిని మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవరకోట ఆలయానికి చాలా పురాతన చరిత్ర ఉందన్నారు.

2 లో..



## ఆబ్కారీశాఖ కార్యాలయం ఆకస్మిక తనిఖీ


- వైన్‌షాపుల టెండర్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

### ఘనంగా ప్రపంచ ఆదివాసి

# దినోత్సవ వేడుకలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని బుధవారం రోజు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఆదివాసి ఆత్మగౌరవ పోరాట యోధుడు కుమ్రం భీం, గోండు వీరుడు రాంజీగోండు విగ్రహాలకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పూలమాలవేసి నివాలులర్పించారు.

పాల్గొని ఆదివాసులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



2వ పేజీలో...

# లక్ష్మివెంకటేశ్వరస్వామి పాలకమండలి ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి





మొదటి పేజీ తరువాయి...

సుమారు 400 సంవత్సరాల చరిత్ర గల ఆలయం ఈ ఆలయం అని అన్నారు. దేవరకోట ఆలయానికి సేవ చేయడం అదృష్టమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. యాదాద్రి నరసింహ స్వామి ఆలయాన్ని రూ.1200 కోట్లతో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించారని నిర్మల్‌లో దాదాపు 900 ఆలయాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కోటి 20 లక్షలతో దేవరకోట ఆలయాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మొదటి విడత రేకుల షెడ్డు ఆఫీసు కార్యాలయానికి 20 లక్షలు రెండో విడత కళ్యాణ మండపానికి 50 లక్షలు, మూడో విడతగా గ్రానైట్ ఫ్లోరింగ్ 50 లక్షలు నిధులు మంజూరు చేశామని అన్నారు. అనంతరం నూతన చైర్మెన్ పాలకమండలి సభ్యులను మంత్రి సత్కరించి అభినందించారు. అనంతరం 68 మంది పురోహితులకు దూపదీప నైవేద్యాల ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, దేవాదాయశాఖ అధికారులు నవీన్ కుమాట్, రవికిషన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి...



ఆదివాసిల హక్కులు, సంస్కృతి, సాంప్రదాయాలకు పరిరక్షణ స్వయం పాలనకు ఎందరో మహనీయుడు త్యాగాలు చేశారన్నారు. వారి పోరాటాలకు గుర్తుగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఉమ్మడి పాలనలో గిరిజన గ్రామాలకు విద్యుత్ సదుపాయం లేక చీకటిలో మగ్గుతూ నివసించడానికి స్థలాలు, పక్కా గృహాలు లేక పూరిగుడిసెల్లో పౌష్టికాహారం లేక చదువుకు, సంపదకు ఆహారానికి ఆరోగ్యానికి నోచుకోలేక జీవనం కొనసాగించే వారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారని చెప్పారు. వారికోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల ఎకరాలకు 1.52 లక్షల మంది అడవి బిడ్డల కోసం పోడు పట్టాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో లక్ష ఎకరాల భూమిని 37 వేల కుటుంబాలకు అందజేస్తున్నామని చెప్పారు. ఆదివాసీల గూడేలు, గిరిజన తండాలను జీపీలుగా ఏర్పాటుచేసి, మావ నాటే మావ రాజ్, మా తండాలలో మారాజనయం అనే ఆదివాసి గిరిజనుల ఆకాంక్షలను సీఎం కేసీఆర్ నెరవేర్చారన్నారు. విద్యా ఉద్యోగ రంగాల్లో ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. నిర్మల్‌లో బంజారా భవన్ నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించామని మంత్రి తెలిపారు.

# ఆబ్కారీశాఖ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

మొదటి పేజీ తరువాయి...

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలో వైన్‌షాపుల ఏర్పాటు కొరకు ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ నిబంధనల మేరకు అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హత గల వాటిని పరిగణలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా మధ్యనిషేధ, ఆబ్కారీ శాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి జిల్లా మధ్యనిషేధ, ఆబ్కారీ శాఖ అధికారి నందగోపాల్‌తో కలిసి మద్యం షాపుల కేటాయింపు కొరకు చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైన్‌షాపులు కేటాయించేందుకు జిల్లాలోని 73 ఎ-4 మద్యం షాపులకి డిసెంబర్ 1,223 నుండి నవంబర్ 30,2025 వరకు 2023-25 సంవత్సరానికి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, జిల్లాలో స్లాబ్ 50లక్షలలో 17 ఎ-4 మద్యం షాపులు, స్లాబ్ 55 లక్షలలో 17 ఎ-4 మద్యం షాపులు, స్లాబ్ 60లక్షలలో 38 ఎ-4 మద్యం షాపులు, స్లాబ్ 65 లక్షలలో 1 ఎ-4 మద్యం షాపు ఉన్నాయని, వీటిలో షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ కేటగిరిలో 10 ఎ-4 మద్యం షాపులు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్‌లో 6 ఎ-4 మద్యం షాపులు, గౌడ కులస్తుల రిజర్వేషన్‌లో 6 ఎ-4 మద్యం షాపులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 18వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని జన్మభూమి నగర్‌లో గల జిల్లా మద్య నిషేధ, ఆబ్కారి అధికారి కార్యాలయంలో/ హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల కమీషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం 11గం॥ల నుండి సాయంత్రం 5గం॥ల వరకు (ఈ నెల 6,13,15 తేదీలు మినహాయించి) దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21వ తేదీన జిల్లా కేంద్రంలోని గోదావరి రోడ్‌లో గల పద్మనాయక కళ్యాణ మండపంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేయడం జరుగుతుందని, దరఖాస్తు కొరకు దరావత్తు లేదని, దరఖాస్తు రుసుము 2లక్షల రూపాయలు చాలాన్/ డి.డి.డిస్ట్రిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, మంచిర్యాల్ పేరిట చెల్లించాలని, లైసెన్స్ రుసుము 6 వాయిదాల పద్ధతిలో చెల్లించాలని, దరఖాస్తుతో పాటు 3పాస్‌ఫోటో సైటజ్ ఫోటోలు సంతకం చేయబడిన పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, కులధృవీకరణ పత్రం ప్రతులు/ఏజెన్సీ ప్రాంతాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన ఏజెన్సీ స్థానిక నివాస ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, దరఖాస్తు సమర్పించే సమయంలో కుల ధృవీకరణ పత్రం గౌడ్/ఎస్‌సి/ఎస్‌టి లేనిచో అఫిడవిట్ పత్రము సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ నరేందర్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# దరఖాస్తుల స్వీకరణలో కరువైన స్పష్టత

మొదటి పేజీ తరువాయి...

ధరఖాస్తులు చేసుకునేందుకు పోటీపడుతున్నారు. ఈ పథకంలో లబ్ధి పొందాలనుకునే లబ్ధిదారులు ఈ నెల 10 లోపే మండల తహసిల్దార్ కార్యాలయంలో ధరఖాస్తులు తీసుకోవాలంటూ సోమవారం సాయంత్రం ఆదేశాలు జారీ కావడంతో గ్రామల్లో ఒక్కసారి వేడెక్కిన వాతావరణం కనిపిస్తుంది. సొంత జాగా ఉన్న లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3లక్షల ఆర్ధిక సాయం అందించేందుకు ప్రభుత్వం అనేక మార్గదర్శకాలు జారీ చేసినప్పటికి లబ్ధిదారుల నుండి ధరఖాస్తులతో పాటు ఏఏ కాగితాలు పొందుపరిచారో స్పష్టత లేకపోవడంతో అనేక గ్రామాల్లో లబ్ధిదారులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. వాస్తవంగా సొంతింటి నిర్మాణాల కోసం ఎన్నో ఏళ్ళుగా కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసినా లబ్ధిదారులకు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మీ పథకంలో కొండంత ఉపశమనం లభించినప్పటికి మూడు రోజుల వ్యవధి ఇచ్చి ధరఖాస్తు చేసుకోవాలనే ఆదేశాలతో తల్లిదండ్రుల నుండి వంశపారపర్యంగా వచ్చిన ఇళ్ల స్థలాలను ఎలా డాక్యుమెంట్ రూపంలో ధరఖాస్తులో పాటు జత చేయాలో తెలవక అనేకమంది లబ్ధిదారులు తీవ్ర గందరగోళంకు గురవుతున్నారు. సొంత జాగాలు ఉన్న లబ్ధిదారులకు స్థలాలు ఉన్నట్లు ఎవ్వరూ ధృవీకరణ చేయాలో అధికారులకు స్పష్టత లేకపోవడంతో లబ్ధిదారులకు సరైన సమాచారం ఇవ్వలేకపోతున్నారు. గృహలక్ష్మి పథకంలో ధరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు సొంత జాగా ఉన్నట్లు ధృవీకరణ పత్రంతో పాటు కులం, ఆదాయం, ధృశీకరణ పత్రాలు పొందుపరచాల్సి ఉండడంతో ధరఖాస్తు చేసుకోవడానికి మరో రెండు రోజులు ఇవ్వడంతో ఎలా కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు పొందగలుగుతామని స్థానిక అధికారులను ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పలేక దాట వేత దోరణి అవలంభిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు పొందడానికి అనేక మంది లబ్ధిదారులు పొదనంతా మీ సేవా కేంద్రాల వద్ద పడుకోవాల్సిన దుస్థితి మండల కేంద్రాల్లో నెలకొన్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గృహలక్ష్మి పథకాన్ని మరో 20 రోజుల పాటు పొడిగించి ఈ పథకంలో ధరఖాస్తు చేసుకోవడానికి లబ్ధిదారులు ఏయే ధృవీకరణ పత్రాలు పొందుపరచాల్సి ఉంటుందో స్పష్టత ఇవ్వడంతో పాటు సొంతింటి జాగలు కలిగిన లబ్ధిదారులకు స్థలాలు ఉన్నట్లు ఎవరూ ధృవీకరణ పత్రాలు జారీ చేయాలో స్పష్టత ఇవ్వాల్సిన ఎంతైనా ఉంది. ప్రభుత్వ గుడిసె లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలనే బృహత్కర లక్ష్యంతో రూపొందించిన గృహలక్ష్మీ పథకానికి సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిజమైన నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి అందే ఆర్ధిక సాయాన్ని ఏ మేరకుకు అందేలా చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే...

# కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**రాయపర్తి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

కష్టకాలంలో కార్యకర్త కుటుంబాలకు అండగా ఉండి వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి శ్రీనివాస్ గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా మృతుని భార్య అంబటి రమాదేవి కి.వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుధాగాని రమేష్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదంలో మరణించగా భార్య సుధాగాని సోమాలక్ష్మిలకు బిఆర్ఎస్ పార్టీ నుండి మంజూరు అయిన 200000 రూపాయల విలువగల బీమా చెక్కులను హన్మకొండలోని క్యాంపు కార్యాలయంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు జాజునాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కంఇకట్ల స్వామి, గూబ ఎల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొమ్మటి సుభాష్, పార్టీ ముఖ్య నాయకులు సుదాగాని రంజిత్, మంద యాకుబ్‌రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, తాటికాయల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖి

**నల్లబెల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో జిల్లా విద్య అధికారి డి.వాసంతి బుదవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా ఎఫ్ఎల్ఎన్ సమయంలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులను పాఠశాలలోని సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమం ద్వారా ఎల్ఎల్ఎన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలని దానికి ఉపాధ్యాయుల చొరవ ముఖ్యమన్నారు. విద్యార్థులు ఎలా నేర్చుకోవాలి అనే దానిపై ఉపాధ్యాయులు లోతుగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని దీని వల్ల సత్ఫలితాలు సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని రాగి జావను తప్పనిసరిగా అందించాలని ఆమె ఆదేశించారు. మధ్యాహ్న భోజనంలో ఎమైనా లోటుపాట్లు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మన ఊరు మనబడిలోని వివరాలను స్థితిగతులను ఉపాధ్యాయుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.

## కాంగ్రెస్ నాయకులపై పోలీసులు ప్రవర్తించిన తీరు అమానుషం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
బాసర ట్రిపుల్ ఐటీలో ఆత్మహత్యకు పాల్పడ్డ విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని, మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై పోలీసులు ప్రవర్తించిన తీరు అమానుషమని ఉద్యమనేత ఆ పార్టీ నాయకులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి మృతదేహం చూసేందుకు వెళ్లిన నాయకులను పోలీసులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పోలీసులు బందోబస్తు మధ్య మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందన్నారు. ఆందోళన చేస్తున్న నాయకులను పోలీసులు దాడిచేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన సీఎం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. విద్యార్థులు మృతిచెందితే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అనాథ శవంలా మార్చురి గదిలో ఉంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునేందుకు అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రంలో ట్రిపుల్ ఐటీని ఏర్పాటు చేస్తే సీఎం కేసీఆర్ విద్యాలయాన్ని నిర్వీర్యం చేసి మూసివేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. విశ్వవిద్యాలయంలో వరుస ఆత్మహత్యలు జరుగుతున్నా విద్యార్థులకు మనోధైర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రరెడ్డి స్థానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిలు ఎందుకు విద్యార్థుల సమస్యలు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అఖిలపక్ష సమావేశం నిర్వహించి బాసర ట్రిపుల్ ఐటీకి నాయకులను తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబీకుల చేతుల్లోకి ట్రిపుల్ ఐటీ వెళ్లిందని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు పన్నాగం పన్నుతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం రెగ్యులర్ వైస్ చాన్సలర్‌ను నియమించాలని కోరారు. విద్యార్థుల ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని విశ్వవిద్యాలయంపై అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఏర్పాటు చేయాలని అన్నారు.

### బాసర ట్రిపుల్ ఐటీని మూసివేసేందుకు కుట్ర విద్యార్థుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే

### కాంగ్రెస్ నేత కూచాడి శ్రీహరిరావు

## ప్రహారిగోడ నిర్మాణానికి భూమిపూజ

**సారంగాపూర్, ప్రభాతవార్త :**
సారంగాపూర్ మండలంలోని స్వర్ణ గ్రామంలో గల ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలల ప్రహారీగోడ నిర్మాణానికి బుధవారం ఎంపిడివో మహిపాల్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రహారీగోడ నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి రూ.32 లక్షలు మంజూరు చేశారని వారికి పాఠశాల విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ప్రహారీగోడ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, రాజేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం



**పెంబి, ప్రభాతవార్త :**
ప్రపంచ ఆదివాసి దినోత్సవంను పురస్కరించుకుని పెంబి మండల కేంద్రంలో మండల ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసుల సాంప్రదాయం ప్రకారం డోలు చప్పుల్ల నడుమ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి కొమురం భీమ్, కొమురం సూరు చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా వచ్చిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఆదివాసి అమరుల చిత్రపటాలకు నివాళులు అర్పించి వారి ఆశయాలకు కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో దుర్వ లక్ష్మణ్, ఎంపిడివో సుధాకర్, ఎంపివో రత్నాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్, బీజేపీ మండల అధ్యక్షులు సదాశివ్, ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు గోరి పెద్దయ్య, గౌరవ అధ్యక్షులు ఎల్లయ్య, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు మంచికంటి లక్ష్మణ్, నాయకులు మల్లెపెల్లి స్వామి, గోదూరి సరోజ, టీకాజీ, లక్ష్మణ్, దేవరావు, ఐదు వెంకటేష్, అంగ నర్సయ్య, సర్పంచ్‌లు రాజు, వసంత్‌రావు, భీమ్‌రావు, సూర్యభాను, రమేష్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆదివాసీలు పాల్గొన్నారు.

**మౌళిక వసతులకు దూరంగా ఆదివాసులు...**

**– సల్ల స్వప్నిల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పెంబి**

మండలంలోని ఆదివాసిల పరిస్థితి నేటికి దయనీయంగా ఉంది. మండలంలోనఇ చాలా గ్రామాలకు కనీసం రోడ్డు సౌకర్యం కూడా సరిగ్గా లేదు. ప్రభుత్వం పెంచి మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టి మండలంలోని ఆదివాసుల గ్రామాలను అభివృద్ధి చేయాలి. ఆదివాసి ప్రజలు కొమురంభీమ్ స్ఫూర్తితో ఐక్యతగా ఉండి హక్కులను సాధించుకోవాలి.

## ఆదివాసీల పోరాట పటిమ చాలా గొప్పది

### కాంగ్రెస్ పార్టీ నేత శ్రీహరిరావు



**సారంగాపూర్, ప్రభాతవార్త :**
సారంగాపూర్ మండలంలోని స్వర్ణ గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీహరిరావు యావత్ ఆదివాసి ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలియజేసి ఆదివాసి హక్కులకై పోరాడిన కొమురంభీం, రాంజీగోండు విగ్రహాలకు పూలమాలవేసి నివాలులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన హక్కులు, వారికి ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీల గురించి అవగాహన కల్పించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీలు అంతరించిపోతున్న తరుణంలో వారి సంరక్షణ దిశగా ఐక్యరాజ్యసమితి చర్యలు చేపట్టే దిశగా ప్రతీ ఏటా ఈ ఆదివాసి దినోత్సవం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ దశరథ్ రాజేశ్వర్, మాజీ జడ్పిటిసి బొల్లోజి నర్సయ్య, ఆది, సలీమ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీచేసిన మంత్రి అల్లోల



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరమని, అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోనఇ డా.బీఆర్ అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. నిర్మల్ మండలానికి చెందిన 94, దిలావర్‌పూర్‌కు 56, సోన్ మండలానికి 49, సారంగాపూర్ మండలానికి 36, మామడ మండలానికి 24 మందికి మొత్తం 278 మందికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ఆడబిడ్డల వివాహాలకు ఇబ్బంది కలుగకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా 100116 రూపాయలను అందజేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి బాలికల విద్యకోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.

## గృహలక్ష్మి దరఖాస్తులకు జనం బారులు

**ముధోల్, ప్రభాతవార్త :**



సొంత స్థలం ఉండి ఇంటిని నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షలను మంజూరు చేసింది. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న నిరుపేదలు సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు మండల కేంద్రానికి బారులు తీరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుదారులు బారులు తీరారు. మండల కేంద్రంలోని మీసేవా కేంద్రాల వద్ద జనాలు దరఖాస్తు చేసుకోవడానికి నేటితో ఆఖరి రోజు కావడంతో మీసేవా కేంద్రాల వద్ద మండల పరిషత్ కార్యాలయం వద్ద జనాలు గుంపులుగా వస్తున్నారు. దీంతో గృహలక్ష్మి దరఖాస్తుకు ఇంటి స్థలం యొక్క రిజిస్ట్రేషన్ పేపర్లు, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, దరఖాస్తుదారుని ఫారం, ఫోటోను జతచేసి ఇవ్వాలని ఎంపిడివో సురేష్‌బాబు తెలిపారు. బుధవారం రోజు 1152 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. గృహలక్ష్మి పథకం గడువును పొడిగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**కడెం, ప్రభాతవార్త :**
ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని బుధవారం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో ఆదివాసి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఆదివాసి నాయకులు నివాళులర్పించారు. అనంతరం తుడుందెబ్బ మండల అధ్యక్షులు అనంతరావు మాట్లాడుతూ ఆదివాసిల హక్కులు, చట్టాలు పరిరక్షణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని కోరారు. కొమురం భీం స్ఫూర్తితో ఆదివాసి నాయకులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్క మధు, కుమురం జుగేది రావు, ఆదివాసి నాయకులు, ఆదివాసులు తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త

## ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

-ఆదివాసీల అభివృద్ధికి ప్రణాళికలు, అన్ని విధాల సహకారం

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఆదివాసీలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి నీలిమ, ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలోని ఐ.బి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఐ.బి.చౌరస్తా నుండి బైపాస్ రోడ్డులోని హరిత ఫంక్షన్ హాల్ వరకు ఆదివాసీ సంప్రదాయ గుస్సాడీ నృత్యాలతో చేపట్టిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించే విధంగా ఆదివాసీ నాయకులు, పెద్దలు కృషి చేయాలని తెలిపారు. ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. పోడు వ్యవసాయం ఆసగు చేస్తున్న అర్హులైన ఆదివాసీలు, గిరిజనులకు ఆర్.వో.ఎఫ్ చట్టం-2005 నిబంధనల మేరకు పోడు పట్టాలు పంపిణీ చేసి వారు సాగు చేసుకుంటున్న భూములపై సర్వ విధానంలో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందని, ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య,



ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు గిరి గూడాలలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనేక ఆదివాసీ గ్రామాలకు రహదారులు, వంతెనల నిర్మాణాలు చేపట్టి ప్రపంచానికి చేరువ చేసి గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, ప్రజల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించిందని తెలిపారు. గిరి వికాసం పథకం ద్వారా ఆదివాసీల వ్యవసాయ కమతాలలో బోర్‌వెల్ ఏర్పాట్లు, జలప్రదం పథకం ద్వారా సాగునీటి సరఫరాతో పాటు అనేక అభివృద్ధి పథకాలను చేపట్టి విజయవతంగా అమలు చేస్తూ ఆదివాసీ ప్రజల జీవన విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ వర్ధాన్ సంఘం నాయకులు,ఆదివాసీ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలను సీజ్ చేసిన ఎంఈఓ



**నస్పూర్, ప్రభాతవార్త :** టీసీ ఇవ్వకుండ విద్యార్థి తండ్రి నేదూరి నర్సయ్యను వేధించిన డాన్ స్కూల్‌ను నస్పూర్ ఎంఈఓ జాడి పోచయ్య సీజ్ చేశారు. బుధవారం నర్సయ్య కుటుంబ సభ్యులు ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా నిర్వహించి విద్యాశాఖ అధికారులు వచ్చిన స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడంతో అక్కడకు వచ్చిన ఎంఈఓ పోచయ్య బాధితులు, ఇతరులు ఫిర్యాదు చేయడంతో పాఠశాలకు తాళం వేసి విచారణ జరుపుతామని తెలిపారు. పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల దగ్గరికి చేరుకొని ఆందోళన చేపట్టారు. డాన్ పాఠశాల యాజమాన్యం తమ పిల్లలకు టీసీలు ఇవ్వకుండా అదనపు ఫీజులు చెల్లించాలని వేధిస్తున్నారని ఆరోపించారు. స్థానిక కౌన్సిలర్ రేగుంట చంద్రశేఖర్ మాట్లాడుతూ డాన్ పాఠశాల యాజమాన్యం ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నాడని అన్నారు.

## ఎస్సీల వర్గీకరణ సాధించేందుకు మాదిగలు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించాలి

-వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెడితే బీజేపీని బలపరుస్తాం

-ఇచ్చిన మాట తప్పిన కేసీఆర్ మాటలు మాదిగలు నమ్మి మోసపోవద్దు

-తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎక్కువ మంది అమరులు, జైళ్ళపాలైన వారు, సాంస్కృతిక ఉద్యమం నిర్మించిన వారు మాదిగలే

-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

**బెల్లంపల్లి, ప్రభాతవార్త :** ఎస్సీల వర్గీకరణ బిల్లు సాధించేందుకు మాదిగలు రాజకీయాలకతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్‌లో నిర్వహించిన నియోజకవర్గ సన్నాహక సభకు మందకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభకు రాష్ట్ర సీనియర్ నాయకుడు మల్హారపు చిన్నరాజం అధ్యక్షత వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన వారిలో, సాంస్కృతిక ఉద్యమం నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేసిన వారిలో కేసుల పాలైజైళ్ళకు వెళ్ళిన వారిలో ఎక్కువ మంది మాదిగలేనని మందకృష్ణ స్పష్టం చేశారు. ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెడతామని హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ మాటను నిలుపుకోకుంటే కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీని చిత్తు చేస్తామని అన్నారు. త్వరలో ఈ నెల చివరన హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభకు మాదిగ బిడ్డలు భారీగా తరలి వచ్చి ఐక్యతను చాటుకొని పాలకులకు కనువిప్పు కలిగించాలని మందకృష్ణ పిలుపునిచ్చారు. నాడు కేంద్రంలో రాష్ట్రం



లోపాలించిన కాంగ్రెస్ ఎస్సీల వర్గీకరణ చేస్తానని మాదిగలను మోసం చేసిందన్నారు. తనను ఎన్నికల్లో గెలిపిస్తే ఎస్సీల వర్గీకరణ కోసం పార్లమెంట్‌లో గళం వినిపిస్తానని చెప్పిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇప్పటికీ నాలుగున్నర ఏళ్ళైనా నాలుగు సెకండ్లు కూడా వర్గీకరణ కోసం మాట్లాడలేదని మందకృష్ణ అన్నారు. నాడు వర్గీకరణ ప్రకటించినప్పుడు మాదిగలకు కొంత న్యాయం జరిగిందన్నారు. ఈ సభలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ చెన్నూర్ సమ్మయ్య, రాష్ట్ర సీనియర్ నాయకుడు దాసారపు ఎల్లయ్య, సీబీసీఐడి రిటైర్డ్ హైదరాబాద్ అడిషనల్ ఎస్పీ పులియాల రవికుమార్, సీనియర్ జిల్లా రాష్ట్ర పట్టణ నాయకులు మిట్టపల్లి మల్లయ్య, మంతెన కొమురయ్య, కుషనపల్లి రాయలింగు, గోగర్ల శేఖర్, నక్క కృష్ణ, పెద్ద సంఖ్యలో ఎమ్మార్పీఎసన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోధకాలు వ్యాధి నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు



**నస్పూర్, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బోధకాలు వ్యాధి నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు డిఎంహెచ్‌వో సుబ్బారాయుడు తెలిపారు. బుధవారం బోధకాలు వ్యాధి నివారణ వాల్ పోస్టర్లను విడుదల చేసి మాట్లాడుతూ జిల్లాలో 1614 టీంలతో 3228 మందిని ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేస్తున్నామని, ఈ నెల 10 నుంచి 12 వరకు బూత్ స్థాయిలో 13 నుంచి 22 వరకు డోర్ టు డోర్, 23 నుంచి 25 వరకు మిస్సయిన వారికి మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలలో 2సంవత్సరాల పై బడిన వారందరికి 7,72000 జనాభాకు అందిస్తామని, ఫైలేరియా తీవ్రమైన వ్యాధి అయినప్పటికి సులభంగా నివారించవచ్చన్నారు. జిల్లాలోని ఆశ, ఆరోగ్య, అంగన్వాడి, మున్సిపల్, విద్యాశాఖ, ఐసిడిఎస్‌ల సహకారంతో విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓలు డాక్టర్ అనిత, నీరజ, వెంకటేశ్వర్లు, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి జీయం కార్యాయలం డిపార్ట్‌మెంట్‌లో బయోమెట్రిక్ విధానం అమలు



**మందమర్రి, ప్రభాతవార్త :** సింగరేణిలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఉద్యోగులు, అధికారులు బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదును అమలు చేసేందుకు ఐ.టి వింగ్ నుండి ఆదేశాలు జారీ మేరకు మందమర్రి కార్యాలయంలో బయోమెట్రిక్ విధానాన్ని ఈ రోజు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బయోమెట్రిక్ విధానం ద్వారా ఉద్యోగులు, అధికారులు హాజరు నమోదు చేసుకోవాలన్నారు. కొవిడ్ కారణంగా ఈ విధానాన్ని నిలిపివేశామని, గతంలో కార్పొరేట్ కార్యాలయంతో ఆపటు జీయం కార్యాలయాలకు మాత్రమే ఉండగా ప్రస్తుతం విభాగాలు, ఆసుపత్రుల్లో అమలు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఆయా అంశాలకు సంబంధించిన ఉత్తర్వులను పర్సనల్ విభాగం ఐ.ఆర్‌వింగ్ జీయం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం విభాగాలు పూర్తయిన తర్వాత గనుల్లో కూడా బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకునే అవకాశం ఉంది అని అలాగే ఉద్యోగులు విధులకు వచ్చే సమయం, వెళ్లే సమయంలోనే హాజరు నమోదవుతుంది అని, మధ్యలో స్పందించదు అని, ఈ విధానం ద్వారా సిబ్బంది తప్పనిసరిగా 8 గంటలు విధులు నిర్వహించవలసి ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీయం రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఐటీ డిఐ మేనేజర్ రవి, జనరల్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసిన సాయిని ప్రసాద్ నేత

**జన్నారం, ప్రభాతవార్త**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కొమురంభీం ఆదివాసీ భవనంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ఎస్‌టి సంస్థ చైర్మన్, టిఎన్‌ఎవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓయూ విద్యార్థి నాయకులు సాయిని ప్రసాద్ నేత, రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ చీఫ్ ఇంజనీర్ ముడిమడుగుల శంకర్, ఓయూ ప్రొఫెసర్ జాడి ముసలయ్యతో కలిసి నేతకాని కుల సంఘం నాయకులుగా రాష్ట్ర సంఏమ శాఖ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్‌ను కలిసి ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రసాద్ నేత మాట్లాడుతూ జన్నారం మండల పరిధిలో ఉన్న ఆదివాసీల జీవన విధానం గూర్చి తెలుపుతూ వారి విద్య వైద్యం కోసం ప్రభుత్వం అధికారులు కృషి చేయాలని కోరారు. ఆదివాసీల జీవన విధానంలో వస్తున్న మార్పులను ప్రభుత్వం ఇటీవల పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన తీరును అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. విద్య ద్వారానే అభ్యున్నతి సాధ్యపడుతుందని ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలల్లో అందిస్తున్న విద్యను ఆదివాసీ విద్యార్థులు అందిపుచ్చుకొని ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు.



## ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల కాగజ్‌నగర్‌లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :



ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని బుధవారం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాజారాం మాట్లాడుతూ ఆదివాసిల హక్కుల పరిరక్షణ కోసం ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించాలని 2014 ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని అన్నారు. కుమ్రం భీంను స్మరిస్తూ ఆదివాసీలకు అండగా ఉన్న పోరాట యోధుడి గురించి వివరించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసులందరూ సంబరాలు జరుకుంటారని అన్నారు. అనంతరం విద్యార్థులు ఆదివాసి సాంప్రదాయలకు సంబంధించిన నృత్యాలు, పాటలు పాడి వారి యొక్క సాంస్కృతిని చాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్ ప్రసాద్, ఎస్‌డి సుజాయత్ అలీ, ఎల్. మహేష్, యం. ధర్మయ్య, పి.నాందేవ్, ఎస్.లక్ష్మణ్, బాబుసింగ్, వార్డెన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గువ్వలగూడలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

...హాజరైన జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని గువ్వలగూడ గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పాల్గొని ఆదివాసిల ఆరాధ్య దైవమైన కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక చర్యల ద్వారా ఆదివాసిల సంక్షేమానికి కృషిచేస్తుందని అన్నారు. ఆదివాసీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి ఆదివాసిల ప్రజల జీవన విధానంలో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. ఆదివాసి విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం కృషిచేస్తుందని అనేక ఆదివాసి గ్రామాల్లో రహదారులు చేపట్టి గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమన్‌కుమార్, మాజీ జడ్పీటీసి మొల్కర్ లక్ష్మణ్,పీఏసీఎస్ డైరెక్టర్ ధర్ని రాములు, ఆదివాసి నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

కెరమెరి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని మండలంలోని ఆదివాసిలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆదివాసి కొమురం భీం భవనం వద్ద ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భాజా భజంత్రీలతో మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలను ప్రదర్శించారు. ర్యాలీ అనంతరం ఆదివాసీలందరూ ఆదివాసి సంస్కృతి ప్రతిభింబించేలా నృత్యాలు చేశారు. ఈ నృత్యాలను వీక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెందూర్ మోతిరాం, వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు జ్ఞానేశ్వర్, రైతుల సంఘం అధ్యక్షులు కేంద్ర బాలాజీ, కుసుమ రావు, ఆదివాసి నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

## మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

... బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :** మేరీ మ్టి మేరా దేవ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీజేపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 9 నుండి 30వ తేది వరకు నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా జిల్లాలో బీజేపి నాయకులు కార్యకర్తలు భారత దేశ కార్తి ప్రతిష్ఠను పెంచే విధంగా త్రపీ ఒక్కరు 13,14,15 తేదీల్లో



జాతీయ పతాకాన్ని తమ ఇండ్లపై ఎగరవేయాలని కోరారు. అదే విధంగా జాతీయ పతాకంను పట్టుకొని ఇంటికి తిరుగుతూ కులమత బేధాలు లేకుండా రాజకీయాలకు అతీతంగా జిల్లాలోని ప్రతీ గ్రామంలో భారత మాతాకీ జై అంటూ ప్రతీ ఇంటి నుండి మట్టి సేకరించాలని అన్నారు. దేశ ప్రధాని నేరేంద్ర మోడి పిలుపు మేరకు కార్యకర్తలందరూ దేశ భక్తితో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సేర్ల మురళీధర్, ధోని శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆత్మారాం నాయక్, పార్లమెంట్ కో కన్వీనర్ కొలిపాక కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు గుల్బం చక్రపాణి, ముత్తు అశోక్, సునిల్ చౌదరి , జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, తాలూకా కన్వీనర్ సొల్లు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల విద్యార్థికి ఎమ్మెల్యే భరోసా

.. కళాశాలకు వెళ్లి విద్యార్థికి ఫీజు అందజేసిన ఎమ్మెల్యే



**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :** కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి ఆడె అశ్విత్‌కి సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఫీజు చెల్లించి నేనున్నానంటూ భరోసా కల్పించారు. తన తండ్రి చనిపోయాడని, తల్లి కూలీపనులు చేస్తూ ఇంటిని పోషిస్తుందని హైదరాబాద్‌లోని పాలిటెక్నిక్‌లో సీటు వచ్చినా చదువుకునేందుకు ఇబ్బందిగా ఉందంటూ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దృష్టికి ఆడె అశ్విత్ తీసుకెళ్లాడు. తన చదువుకు సంబంధించిన ఫీజును చెల్లిస్తానని భరోసా కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హైదరాబాద్‌లో చదువుతున్న విద్యార్థి అశ్విత్ వద్దకు స్వయంగా వెళ్లి ఫీజును అందించారు. అదే విధంగా మెస్ చార్జీ 3 సంవత్సరాల ఫీజును తానే చెల్లిస్తానని విద్యార్థికి భరోసా కల్పించారు. పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకువాలని ఆకాంక్షించారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :** సదరం శిబిరాలను కుమ్రం భీం జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఓ సురేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 17 నుండి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సదరం శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి గాను దివ్యాంగులు తమకు సంబంధించిన ప్రాథమిక ఆర్యో కేంద్రాలలో వికలత్వ పరీక్ష చేసుకొని మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకొని శిబిరానికి హాజరు కావాలని సూచించారు. అదే విధంగా శిబిరానికి వచ్చే ముందు వికలత్వ పరీక్ష చేయించుకున్న పత్రమును వెంట తీసుకురావాలని పేర్కొన్నారు. ఈనెల 17న మూగ, చెవిటి వారికి, 18న కంటి, 22న ఎముకలు, 29న మానసిక వైకల్యం ఉన్న వారికి శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## డిగ్రీలో చేరడానికి ప్రత్యేక అవకాశం

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :** ఇంటర్ ఉత్తీర్ణులై ఇప్పటి వరకు డిగ్రీలో చేరని విద్యార్థులు ప్రభుత్వం మరోసారి ప్రత్యేక అవకాశం కల్పించినట్లు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మీనర్సింహం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13 వరకు విద్యార్థులు దోస్త్‌లో నమోదు చేసుకోవడం ద్వారా డిగ్రీలో చేరడానికి చివరి అవకాశం కల్పించడం జరిగిందని వారు తెలిపారు. ఇతర వివరాలకు విద్యార్థులు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్‌లైన్ కేంద్రానికి సంప్రదించాలని వారు సూచించారు. వివరాలకు 7013607011, 9440194179 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## గృహలక్ష్మి దరఖాస్తు సేకరణ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీపీ

**వాంకిడి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన



గృహలక్ష్మి పథకం వల్ల ఇండ్లు లేని నిరుపేదలకు స్వంత ఇంటి కల నెరవేరబోతుందని ఎంపీపీ ముండే విమలాబాయి అన్నారు. వాంకిడి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గృహలక్ష్మి దరఖాస్తు సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతీ ఒక్కరు దరఖాస్తు దారుని దరఖాస్తు స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ముండే దీపక్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## మూఢనమ్మకాలతో జీవితాలు కోల్పోవద్దు

**కెరమెరి, ప్రభాతవార్త :** మూఢనమ్మకాలతో జీవితాలను కోల్పోవద్దని జిల్లా సబ్‌జడ్జీ యువరాజ్ అన్నారు. బుధవారం మండలంలోని కొరారి



గ్రామంలో ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసీలకు ఆదివాసి హక్కుల రక్షణ చట్టబద్ధమైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు భ్రూణ హత్యలు చేయకూడదని, చేతబడులను నమ్మవద్దని అన్నారు. ఆదివాసీలు తమ హక్కుల రక్షణపై అవగాహన పెరగాలంటే ముఖ్యంగా తన పిల్లను బడికి పంపి ఉన్నతమైన చదవును చదివించాలని ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాలు తెలుసుకోవాలంటే విద్యతోనే సాధ్యపడుతుందన్నారు. ఆదివాసీల హక్కులతో పాటు బాధ్యత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుల్వంత్ రావు, ఏజేపి దీపక్ రావు, ఎం. అంజలిదేవి, హరీష్, న్యాయవాదులు ప్రదీప్ నాయక్, నాగరాజు, ఎస్ఐ విజయ్, పోలీసు సిబ్బంది , ఆశా వర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**-కొమురంభీం విగ్రహానికి నివాళులర్పించిన కలెక్టర్, ఎస్పీ**



**ఉట్నూర్, ప్రభాతవార్త:** సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ, ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఉట్నూర్ కేబీ కాంప్లెక్‌లోని కొమురంభీం విగ్రహానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులుర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భవిష్యత్ తరాలు ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరికీ ఈసందర్భంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో 12,222 మందికి పోడు భూములకు పట్టాలను పంపిణీ చేశామన్నారు. రైతుబంధును అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, ఆదివాసీలు యువత ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఆదివాసీల అభివృద్ధికి పోలీసు శాఖ పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు ఆదివాసీలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురి ఎంతగానో అలరించాయి. ఈకార్యక్రమంలో డీడీ దిలీప్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శైలజ, ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, ఈఈ భీంరావు, ఏపీఓ భాస్కర్, ఆర్సీఓ గంగాధర్, జిల్లా సార్‌మేడీ దుర్గు పటేల్, వివిధ ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదివాసీలను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తామని చెప్పి ఫారెస్ట్ పట్టాలు ఇచ్చి ఆదివాసీలకు మోసం చేసిందని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు సోయం బాపురావు అన్నారు. బుధవారం కేస్లాపూర్ గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సార్‌మేడీ, పటేల్ వ్యవస్థ తొమ్మిది తెగల ఆదివాసీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా సోయం బాపురావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడారు. ముందుగా ఆదివాసీ ప్రజలకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు నాలుగు లక్షల మంది పోడు భూముల పట్టాల కోసం దరఖాస్తులు సమర్పిస్తే కేవలం లక్ష మందికే ఫారెస్ట్ పట్టాలు పంపిణీ చేసి ఆదివాసులను మోసం చేసిందన్నారు. ఆదివాసీ హక్కుల కోసం తొమ్మిది తెగల నాయకులు ఏకమై ఐక్యంగా ఉంటూ పోరాటం చేయాలన్నారు. ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను ఎస్టీ హోదా రద్దు చేయాలని గత సంవత్సరాల నుంచి పోరాడుతున్నామన్నారు. అనంతరం కేస్లాపూర్ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలను ఆసక్తిగా తిలకించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మాబొజ్జు, ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షులు కోవా దౌలత్‌రావ్; సిడాం భీమ్‌రావు, తొమ్మిది తెగల సమన్వయకర్త, జడ్పీటీసీ అర్క పుష్పాల, ఎంపీపీ పోటే సోబాబాయి, స్థానిక సర్పంచ్ మేస్రం రేణుక ప్రదాన్, సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్వ నగేష్, జడే పాండురంగ, కోలం సంఘం జిల్లా అధ్యక్షుడు కొడప సోనేరావు, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడప నగేష్ పాల్గొన్నారు.

## త్వరలో బోథ్ రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు

**- హామీ ఇచ్చిన ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**



**బోథ్, ప్రభాతవార్త:** బోథ్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని 25రోజుల నుంచి చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు బుధవారం ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌పై నమ్మకం ఉంచాలని, ఇటీవలే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని సీఎంకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని, అందుకుగాను ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, తప్పకుండా అతి త్వరలో బోథ్ రెవెన్యూ డివిజన్ సాధిస్తామని మండల వాసులకు సాధన సమితి సభ్యులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## నూతనంగా II చెక్ డ్యామ్‌లను మంజూరు

**- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

**-ముఖ్యమంత్రి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే**

**బోథ్, ప్రభాతవార్త:** ఇరిగేషన్ శాఖ ఫేస్ 2లో జీఓ నెం.20లో భాగంగా భీంపూర్ మండలంలోని కామట్‌వాడ చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ.2.75కోట్లు, సిరికొండ మండలంలోని రాంపూర్ చెక్ డ్యామ్ కోసం రూ.3.18 కోట్లు, ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ చెక్ డ్యాం కోసం రూ. 2.93 కోట్లు, ఇచ్చోడ మండలంలోని బాజ్జీపేట్ చెక్ డ్యామ్ కోసం రూ.8.41 కోట్లు, గుడిహత్నూర్ మండలంలోని ఉమ్రి చెక్ డ్యామ్ కోసం రూ.3.25 కోట్లు, గుడిహత్నూర్ మండలంలోని శాంతాపూర్ చెక్ డ్యామ్ కోసం రూ.4.08 కోట్లు, గుడిహత్నూర్ మండలంలోని బిల్లూరి చెక్ డ్యామ్ కోసం రూ.3.00కోట్లు, బోథ్ మండలంలోని పొచ్చేర చెక్ డ్యామ్ కోసం రూ.4.12 కోట్లు, నేరడిగొండ మండలంలోని బోరిగామ్ చెక్ డ్యామ్ కోసం రూ.2.34 కోట్ల రూపాయలు మొత్తం నియోజక వర్గానికి రూ.40.02 కోట్లు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** తలమడుగు మండలంలోని పల్లి(బి) గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే గ్రామంలో యూపీఎస్ బడిలో మన ఊరు మన బడి పనులను పరిశీలించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మొరువక గంగాధర్ (పోస్ట్‌మాన్) మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుమ్ర లక్ష్మీ, ఎంపీటీసీ విఠల్, గంగన్న, సంజీవ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి జిల్లా ఎస్పీ



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా డిగ్రీ కళాశాలలో వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. హర్బాల్ సింగ్ సీనియర్ జర్నలిస్టు, జాగ్రామ్ సమ్ ప్రిన్సిపాల్, వెంకట్ పూర్వ విద్యార్థుల కార్యదర్శి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఫోటోగ్రఫీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

## ఝురిపూనగూడలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** తలమడుగు మండలంలోని ఝురి పూనగూడ గ్రామంలో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలను అంగరంగ వైభవంగా ఆదివాసీలు డోలు భాజాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈగ్రామంలో మండల కేంద్రంతో పాటు సాయిలింగి, ఉమ్రి, దెగామ మండల వ్యాప్తంగా ఆదివాసీ దినోత్సవం వేడుకలు కన్నుల పండుగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఝురి సర్పంచ్ రఘు, మండల వైస్ ఎంపీపీ పెందూర్ దివ్యమాదవ్, సాయిలింగి, సర్పంచ్ జంగాల రేవతి పొచ్చన్న, ఆదివాసీ నాయకులు కుమ్రా జ్ఞానేశ్వర్, మండల సర్మెడి సిడాం మాదవ్, గ్రామ పటేల్ కుమ్ర గంగాధర్, మహాజన్ సిడాం లక్ష్మణ్, గ్రామ పెద్దలు భాస్కర్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## స్పౌస్ టీచర్లకు ఇచ్చే పది పాయింట్లను రద్దు చేయాలి

**–తెలంగాణ నాన్ స్పౌస్ టీచర్స్ మండల అధ్యక్షులు రామకృష్ణ**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** స్పౌస్ టీచర్లకు ఇచ్చే పది పాయింట్లను రద్దు చేయాలని తెలంగాణ నాన్ స్పౌస్ టీచర్స్ మండల అధ్యక్షులు రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన స్పౌస్ టీచర్లకు ఇచ్చిన పది పాయింట్లు రద్దు చేయాలని కోరుతూ తలమడుగు మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో నాన్ స్పౌస్ టీచర్స్ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ నాన్ స్పౌస్ టీచర్స్ మండల అధ్యక్షులు రామకృష్ణ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు స్వామి, తలమడుగు కాంప్లెక్స్ హెచ్‌ఎం వై వినోద్‌రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్యాంసుందర్‌రావు, తలమడుగు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ అధ్యక్షురాలు మెస్రం మీనా అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్ మాట్లాడారు. ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బహుజన రాజ్యంలో ఆదివాసులకు అన్ని రంగాల్లో వాటా కల్పించి వారికి న్యాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, జిల్లా నాయకులు సిర్ర సంతోష్, ఛత్రపతి, వెట్టి దేవిదాస్, ప్రియాంక, నిర్మల, తులసి, లలిత పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**- పాల్గొన్న ఆయా పార్టీల నాయకులు**



**బోథ్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆదివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివాసులు మండలంలోని తమ సంప్రదాయాలు ప్రకారం డోలు సన్నాయి వాయిద్యాలు మోగిస్తూ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్‌లోని కొమురంభీం విగ్రహం వద్దకు చేరుకొని ఆ మహనీయుడికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకటి దశరథ్, ఎంపీపీ తుల శ్రీనివాస్‌లు మాట్లాడారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సంధ్యారాణి, పాల్గొన్నారు.

## బీసీ కుల వృత్తులకు చెక్కుల పంపిణీ



**బోథ్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన బీసీ కులవృత్తులకు లక్ష రూపాయల సహాయ పథకంలో భాగంగా బోథ్ మండలంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ముఖ్యఅతిథిగా హాజరై మొదటి విడతగా నియోజక వర్గంలోని 300 మంది బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల చొప్పున చెక్కులు అందజేశారు. అలాగే ఆయా మండలాలకు చెందిన 30 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, బీసీ ఆఫీసర్ రాజలింగు, అధికార ప్రతినిధి మెట్ట కిరణ్‌కుమార్, జడ్పీటీసీ సంధ్యారాణి, సర్పంచ్ సురేందర్ పాల్గొన్నారు.

## నేరడిగొండలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని ఆదివాసీ భవనం దగ్గర జెండాను గిరిజనులు ఆవిష్కరించారు. అలాగే మండలంలోని లఖంపూర్ రాయిసెంటర్ ఆదివాసీ గ్రామాలు, గూడెలలో అక్కడి పటేళ్లు,మహాజన్‌లు జెండాను ఆవిష్కరించారు. నేరడిగొండ మండల కేంద్రంలో ఆదివాసీ భవనం వద్ద కార్యక్రమంలో రాయిసెంటర్ సార్మేడి ఆత్రం సోన్‌రావు, ఆదివాసీ నాయక్‌పోడ్ మండల అధ్యక్షుడు పెరుమండ్ల గంగాధర్, ఆదివాసీ సర్పంచులు, ఆడిగాం రాజు, నగేష్, భీముడు, నాయకులు కొట్నాక్ కోటేశ్వర్, జైతు గంగారామ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
ఉట్నూర్ పట్టణానికి చెందిన ఏటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లక్కేరావు ఇటీవల మృతి చెందారు. బుధవారం వారి ఇంటికి ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్‌నాయక్ వెళ్లి లక్కేరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె వెంట మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## నూతన ఎస్సైకు సన్మానం




**ఉట్నూర్, ప్రభాతవార్త:**
నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ప్రదీప్‌కుమార్‌ని పోలీసు కార్యాలయంలో బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై ప్రదీప్‌కుమార్ మాట్లాడారు. శాంతి భద్రతల దృష్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు శాఖ నుంచి సేవలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షులు తన్నీరు సతీష్, కలేరి రవి చందర్, సుశీల్‌కుమార్, పాల్గొన్నారు.

## కొమురంభీం విగ్రహానికి పాలాభిషేకం

**బోథ్, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ ఆవరణలో గల ఆదివాసీల ఆరాధ్య దైవం అయిన కొమురంభీమ్ విగ్రహానికి ఎంపీపీ తుల శ్రీనివాస్ పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## బాసర ఆర్జీయుకేటి వద్ద ఉద్రిక్తత, టీజెఎస్ విద్యార్థి నాయకులు అరెస్ట్



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**
బుధవారం రోజున బాసర ట్రిపుల్ ఐటీ వద్ద ఉద్రిక్త వాతాకరణం నెలకొంది. బాసర ట్రిపుల్ ఐటీ ముట్టడి కార్యక్రమం చేపట్టిన టీజేఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సర్ధార్ వినోద్ కుమార్ విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి బాసర పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సర్ధార్ వినోద్ కుమార్ మాట్లాడుతూ బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థి జాదవ్ బబ్లూ మరణం మీద అనేక అనుమానాలు ఉన్నాయని, ట్రిపుల్ ఐటీ నిత్యం విద్యార్థుల ఆత్మహత్యలకు అడ్డాగా మారిందని, ఒక సంవత్సర కాలంలో నలుగురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడినా కూడా కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటి దాకా కనీసం స్పందించలేదని ఆరోపించారు. విద్యార్థుల ఆత్మహత్యల మీద హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, జాదవ్ బబ్లూ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఐటీ ముట్టడి కార్యక్రమం నిర్వహించి టీజెఎస్ విద్యార్థి విభాగం నేతలను అరెస్ట్ చేసి బాసర పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో వి.జే.ఎస్ రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసిరాం, నాయకులు మినాజ్,రాజు, శ్రీనివాస్, చందు తదితరులు ఉన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవంను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు

**మందమర్రి, ప్రభాతవార్త**
మందమర్రి జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి జియం కార్యాలయంలో నిర్వహించినటువంటి సమావేశంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవంను ఘనంగా నిర్వహించడం కొరకు అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం కోసం సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీయం రాజేశ్వర్ రెడ్డి, సివిల్ డీజీయం శ్రీనివాసులు, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు. సివిల్ ఎస్.ఇ.జయప్రకాష్, ఏరియా వర్క్‌షాప్ డీజీయం నరసింహరాజు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, సీనియర్ పిఓ మైత్రేయ బంధు, సంక్షేమాధికారి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

## మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గద్దర్‌కు నివాళి

**నస్పూర్, ప్రభాతవార్త**
ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం నస్పూర్ పట్టణంలోని సీసీసీ కార్నర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాల సంక్షేమ సంఘం సభ్యులు గద్దర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు గోశిక మనోజ్ కుమార్ మాట్లాడుతూ గద్దర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నలిచిపోతారాన్నరు. గద్దర్ పాటకు మరణం లేదని, తొలి, మలి దశ తెలంగాణ పోరులో గద్దర్ తన ఆట,పాటలతో ప్రజలను చైతన్యపరిచి, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు. గద్దర్ మరణానంతరం కొంతమంది అర్టిస్టులు సోషల్ మీడియా ద్వారా విమర్శలు చేయడాన్ని సహించబోమని,వారు ప్రజాక్షేత్రంలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంజచిత్ బహుజన్ ఆగాడి తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల కోఆర్డినేటర్ దాసరి వెంకటరమణ, మన సంక్షేమ సంఘం అధ్యక్షులు గోశిక మనోజ్ కుమార్, ఉపాధ్యాక్షులు జువాజి నందయ్య, పండుగ శ్రీనివాస్, కొంపెల్లి పోశం, పసరుగొండు రాజయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.



## రాబోయే ఎన్నికల్లో ఖానాపూర్ నియోజక వర్గ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

–టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ భోజ్జు పటేల్
– మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ భోజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో బీఆర్ ఎస్ పాలనను భూస్థాపితం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు ముఖాడే ఉత్తం, పట్టణ అధ్యక్షుడు ఎండీ జహీర్, జిల్లా నాయకుడు సోన్ కాంబ్లే జితేందర్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనక తులసిరాం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమానే వెంకటరావ్, సీనియర్ నాయకులు గైక్వాడ్ భగవాన్, ఖానాపూర్ నియోజక వర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆత్రం కళ్యాణ్; సేవాదళ్ మండల అధ్యక్షుడు చాహకటి మానిక్‌రావు, నాయకులు సోన్ కాంబ్లే, ప్రకాష్ పాల్గొన్నారు.


## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీ సోయంబాపురావు
-యూనియన్ బ్యాంక్ ప్రారంభం



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ సోయం బాపురావు, ఎమ్మెల్యే రేఖానాయక్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్‌ను వారు ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ట్రైకార్ పథకం కింద 200 మంది గిరిజనులకు మంజూరైన రుణాలను అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పోటే శోభాబాయి, సర్పంచ్ కోరెంగ గాంధారి, జడ్పీటీసీఈ అర్క పుష్పలత, యూనియన్ బ్యాంక్ సీజీఎం భాస్కర్, డీజీఎం శంకర్, ఏజీఎం కోటయ్య, యూనియన్ బ్యాంక్ మేనేజర్ గౌరవ భగత్, ఎంపీటీసీలు స్వర్ణలత రాజేశ్వర్, ఆశబాయి పాల్గొన్నారు.

## హైమాస్ లైట్లు ప్రారంభం



**ఉట్నూర్,ప్రభాతవార్త:**
మండలంలోని మత్తడి పంచాయతీలోని సుంగుగూడ గ్రామంలో ఎంపీపీ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను బుధవారం ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రషీద్, మడావి మోతిరాం పాల్గొన్నారు.

# ఆదివాసీల సంక్షేమానికి కృషి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి , ప్రభాతవార్త :

ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యల ద్వారా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆదివాసి భవనల్‌లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పి సురేష్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి హాజరై జెండా వద్ద పూజలు నిర్వహించి కొమురం భీం, అమరుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాల ద్వారా కృషి చేస్తుందని, ఆదివాసి ప్రజల జీవన విధానంలో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందని, ఆదివాసి విద్యార్థులకు నాణ్యమైన విద్య విధానంలో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందని, ఆదివాసి విద్యార్థులకు నాణ్యమైన విద్య,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనేక ఆదివాసి గ్రామాలకు రహదారులు, వంతెనల నిర్మాణాలు చేపట్టి గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని , ప్రజల సౌకర్యార్థం, మౌళిక వసతులు కల్పించిందని, ఆదివాసి రైతులకు పోడు పట్టాలు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఆదివాసి పటేళ్ల కృషి చేయాలని తెలిపారు. ఆదివాసి ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శఇంచిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆసిఫాబాద్ డీఎస్పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు నిర్వహించారు. ఆదివాసి దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లను ఆదివాసి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి అచ్చేశ్వర్‌రావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని రమాదేవి, జిల్లా రాయి సెంటర్ సర్‌మెడి కుర్సింగ మోతిరామ్, ఆదివాసి నాయకులు గుణవంతరావు, పెందూర్ సుధాకర్, పర్చకి కేశవరావు, ఆదివాసి తెగల నాయకులు, ఎంపిపి అరిగెల మల్లికార్జున్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.









## సింగరేణిలో బయోమెట్రిక్ విధానం అమలు

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి జీయం కార్యాలయంలో బయోమెట్రిక్ విధానాన్ని మందమర్రి జియం మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో ఈ బయోమెట్రిక్ విధానాన్ని అన్ని డిపార్ట్‌మెంట్ గనుల పైన ప్రారంభించేందుకు సింగరేణి చర్యలు తీసుకుంటుందని త్వరలోనే ఈ కార్యక్రమం పూర్తవుతుందని గతంలో ఈ విధానం అమల్లో ఉన్నప్పటికీ కోవిడ్ కారణంగా మధ్యలో నిలిపివేయడం జరిగిందని తిరిగి ఈ విధానాన్ని మరల ప్రారంభించేందుకు సింగరేణి సంస్థ చర్యలు తీసుకుంటుందని ఈ విధానం ద్వారా కార్మికులు విధులకు వచ్చే టైం వెళ్లే టైం నమోదు అవుతుందని మధ్యలో ఈ బయోమెట్రిక్ విధానం పనిచేయదని ఈ విధానం ద్వారా కార్మికులు ఎనిమిది గంటలు పని చేసింది. లేనిది తెలుసుకోవచ్చని కాబట్టి కార్మికులందరూ ఈ విధానాన్ని ఉపమోగించుకోవాలని జీయం సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీయం రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఐటీ,డివై మేనేజర్ రవి, జీయం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని పరామర్శించిన పుస్కూర్ రాంమోహన్ రావు

నస్పూర్, ప్రభాతవార్త



ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న నస్పూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు భూపతి రవిని బుధవారం తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పుస్కూర్ రాంమోహన్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా రాంమోహన్ రావు భూపతి రవి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాని ఆకాక్షించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని పరామర్శించిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు రాచకొండ వెంకటేశ్వర రావు, భారత జాగృతి విద్యార్థి విభాగం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు తోకల సురేష్ యాదవ్, పురుషోత్తమ్, పెట్టం నరేష్, సుధాకర్ రెడ్డి, సింగతి మురళి, బెల్లంకొండ మురళి, బొడ్డు తిరుపతి పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

బెజ్జూర్, ప్రభాతవార్త :

బెజ్జూర్ మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని మండలంలోని ఆదివాసీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆదివాసీ భవనం వద్ద జడ్పీటిసి పంద్రం పుష్పలత ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని కొమురం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భా భజంత్రీలతో మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలను ప్రదర్శించారు. ర్యాలీ అనంతరం ఆదివాసిలందరూ ఆదివాసి సంస్కృతి ప్రతిభింబించేలా నృత్యాలు చేశారు. ఈ నృత్యాలు వీక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆత్రం సాయి, సర్పంచ్ కుమురం హన్మంతు, ఆదివాసి నాయకులు సిడాం సకారాం, పంద్రం భిక్షమయ్య, ఎలాది శేఖర్, ఆలం అనిల్, కొడిపె శంకర్, కొడిపె విశ్వేశ్వర్, తలండి లక్ష్మణ్, ఇతర ఆదివాసి నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**-శ్రీరాంపూర్ జీయం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త

77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ పై బుధవారం అన్ని విభాగాల అధిపతులతో జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి జీయం కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరలన మేనేజర్ మాట్లాడుతూ ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జీయం కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డీజీయం(పర్సనల్) పి.అరవింద రావు, డీజీయంలు(సివిల్) జి.శివరావు, ఆనంద్ కుమార్, డీజీయం(ఐఏడి) చిరంజీవులు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ పీవో కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలతో యువతకు ఉద్యోగాలు



**-ఉద్యోగుల మారుపేర్ల సమస్యను పరిష్కరిస్తాం**

**-త్వరలో కారుణ్య నియామకాల వయోపరిమితి 40సంవత్సరాలకు పెంపు**

**-తెబొగకాసం వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య**

నస్పూర్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం సీఎం కేసీఆర్ కారుణ్య నియామకాలు అమలు చేసి 15వేల మంది యువతకు, ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ల ద్వారా 5వేల మందికి ఉద్యోగాలు కల్పించారని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ3, ఎ3ఓ గనిపై ఏర్పాటు చేసిన ద్వార సమావేశంలో మాట్లాడుతూ అతి త్వరలో కారుణ్య నియామకాల వయోపరిమితి 40 సంవత్సరాలకు పెంపు ఉత్తర్వులు వెలువడుతాయని తెలిపారు. 2022వ సంవత్సరంలో ఉద్యోగంలో చేరి 190 సర్వేస్, 240 అండర్ గ్రౌండ్ మాస్టర్లు పూర్తి చేసిన బదిలీ వర్కర్ కార్మికులను నెల రోజుల్లో జనరల్ మజ్దూర్ పదోన్నతి కల్పిస్తామన్నారు. 11వ వేజ్ బోర్డు శాస్త్రీయంగా లేదని, జాతీయ సంఘాల కార్మికులకు అన్యాయం చేశాయన్నారు. ఉద్యోగుల మారుపేర్ల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. సింగరేణిలో ప్రొడక్షన్, టర్నోవర్ పెరిగి అత్యధిక లాభాలు రావడంతో ఎక్కువ మొత్తంలో లాభాల వాటా 30శాతం పెంచి, ఈ సంవత్సరం 700 కోట్ల లాభాలను కార్మికులకు అందజేయనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ సింగరేణి కార్మికుల పై ప్రేమతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. 10లక్షల వడ్డీలేని రుణం, కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, పదవీవిరమణ వయస్సు 61 సంవత్సరాలకు పెంపు, మహిళలకు డిపెండెంట్ ఉద్యోగాలతో పాటు మెటర్నిటీ లీవ్, చైల్డ్ కేర్ లీవ్ వంటి కోల్ ఇండియాలో లేని ఎన్నో హక్కులు ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి కార్మికులకు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, గని ఫిట్ సెక్రటరీ రిక్కల గోపాల్ రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షులు అన్నయ్య, మంద మల్లారెడ్డి, ఏరియా జీయం చర్చల ప్రతినిధి పెట్టం లక్ష్మణ్, బ్రాంచ్ సెక్రటరీలు పానుగంటి సత్తయ్య, గడ్డం మహిపాల్ రెడ్డి, భూపతి అశోక్, కానుగంటి చంద్రయ్య, ల్యాగల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మోతే రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.